311) సామంతం

ప॥ సారిది మమ్మిట్టే దయజూతువుగాకా। నెరసి మరి యెక్కడా నేమి విన్నవించే మికను॥

చ॥ తలచితి నీరూపము తగిలితి నీపాదాలు। కలసితి నీదాసులగమిలోనను।
చలివాసె భవములు నడిదీరె గర్మములు। యెలమి నీమహిమలు యేమిచెప్పే మికను॥

చ॥ నీముద్రలు ధరించితి నీగుణాలు వొగడితి। చేముట్టి పూజించితి శ్రీయంగాలు।
తామసములెల్లా నూడె తతివచ్చె సాత్వికము। గోమున మరేమి నిన్ను కొసరే మికను॥

చ॥ తిరుమణి ధరించితి తీర్థప్రసాదాలు గొంటి। విరివైననీకథలు వీనుల వింటి।
పరగ శ్రీవేంకటేశ పరము నిహము గంటి। అరసి యితర మేమి ఆశపడే మికను॥